RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు | జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | శనివారం 23 నవంబర్ 2024

సంపుటి: 2 | సంచిక: 194 | పేజీలు: 4 | వెల: రూ.5/-



చురుకుగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులు
పరిశీలించిన సీఎం రేవంత్

2లో..




### భారతీయ సంస్కృతీ

# సంప్రదాయాలు గొప్పవి

**వాటిని మరింతగా పటిష్టం చేసుకోవాలి**
**లోక్‌మంథన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పిలుపు**
**రెండురోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీకి ప్రయాణం**

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): భారతీయ సంస్కృతి, ఆచారాలను నిరంతరం పటిష్ఠం చేయాల్సి ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో లోక్‌మంథన్ ప్రధాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్ మంథన్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. '2018లో రాంచీలో లోక్‌మంథన్ కార్యక్రమంలో పాల్గొన్నా. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పటిష్ఠానికి ఈ ప్రయత్నం గొప్పది. ఇందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నా. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతిలో భాగం. ఇది ఇంద్రధనస్సులోని సౌందర్యాన్ని సూచిస్తుంది' అని ద్రౌపదీ ముర్ము అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేసే గొప్ప కార్యక్రమం అని లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన పరంపర చాలా ఘనమైనవి అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం.. పాటిస్తాం అన్నారు. ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని తెలిపారు. ఇన్ని భిన్న సంస్కృతులు ఒకేచోట ఉండటం నిజంగా చాలా గొప్ప విషయం అన్నారు. ఇవన్నీ కలిసిన సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనదన్నారు. వనవాసి, నగరవాసి అని లోకమంథన్ కార్యక్రమంలో.. అహల్యాబాయ్ హోల్కర్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరాంగనల పై ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని తెలిసి హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రేరణ ఎప్పటికీ మనకు అవసరం అన్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తుండటం అభినందనీయం అన్నారు. ఇండోనేషియా సహా వివిధ దేశాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా తమ సంస్కృతిని

..మిగతా 2లో

### లక్షలాది క్యాబ్ డ్రైవర్ల కుటుంబాలపై

# ప్రభుత్వ చూపు పడాలి!

## దొరకని యాజమాన్యాల మానవత్వం?

**సుమోటోగా తీసుకొని న్యాయస్థానాలు సైతం స్పందించాలి!**




డ్రైవర్ల శ్రమ దోపిడీ చేస్తున్న ఓలా, ఉబర్, రాపిడో దోపిడీ సంస్థలు



డ్రైవర్ల శ్రమ దోపిడీని సుమోటోగ, గౌరవ హైకోర్టు స్వీకరించాలని న్యాయస్థానాలను వేడుకుంటున్న క్యాబ్ డ్రైవర్లు

- క్యాబ్ డ్రైవర్లను అడ్డంగా దోచుకుంటున్న ఓలా, ఉబర్ల యాజమాన్యాలు
- తమ ఆదాయం కార్ల మెయింటెనెన్స్, ఈఎంఐ లకే సరిపోతుంది అని అంటున్న క్యాబ్ డ్రైవర్లు
- పిల్లలకు నాణ్యమైన విద్యను అందించలేక పోతున్నామంటున్న డ్రైవరన్నలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ సమస్యలపై దృష్టి పెట్టాలని వేడుకుంటున్న డ్రైవర్ల కుటుంబాలు
- తమ శ్రమ దోపిడీని అరికట్టి, ఆర్థిక దోపిడి నుండి కాపాడాలి అని అంటున్న డెలివరీ బాయ్స్
- కిలోమీటర్‌కు అన్ని రకాల రైడ్ ల పై 10 రూపాయల నుంచి 25 రూపాయలకు పెంచాలని డ్రైవర్ల మూకుమ్మడి డిమాండ్
- తమ డిమాండ్లను న్యాయస్థానాలు పెద్ద మనసుతో సుమోటోగా స్వీకరించి ప్రభుత్వాలకు మార్గదర్శకాలను సూచించాలనీ హైకోర్టు ను వేడుకుంటున్న డ్రైవర్ల సంఘాలు, డ్రైవర్ల కుటుంబాలు

**ప్రభాత సూర్యుడు దినపత్రిక చీఫ్ ఎడిటర్ కస్బా శంకర్రావు డ్రైవర్ల శ్రమ దోపిడీ వార్త**

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): దేశంలోనే హైదరాబాద్ మహానగరానికి అన్ని హంగులతో గుర్తింపు వస్తున్న సందర్భం. ముఖ్యంగా దేశ ప్రజలకు అన్నం పెట్టే తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ తెలుగు రాష్ట్రాలు వ్యవసాయ ఆధారిత రాష్ట్రాలు అన్న సంగతి చెప్పుకుంటూ వస్తున్న విషయం గతం. కానీ ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాల గ్రామీణ వాతావరణం వ్యవసాయ రంగం నుండి శాస్త్ర, సాంకేతిక రంగాలకు రెండు రాష్ట్రాల యువత దృష్టి పెట్టి ఐటి రంగాన్ని ప్రపంచంలోనే గుర్తింపు తెచ్చి, ఐటి రంగ ప్రాంతాలు అంటే హైదరాబాదు, వరంగల్లు, కరీంనగర్, విశాఖపట్నం, విజయవాడ, అమరావతి అన్న రీతిలో తెలుగు రాష్ట్రాల యువత దూసుకుపోతున్న విషయం చూస్తున్నాం. రెండు తెలుగు రాష్ట్రాల వ్యవసాయ రంగం నుండి శాస్త్ర, సాంకేతిక రంగాల వైపు తెలుగు యువత ప్రయాణం చేస్తోంది అనడానికి హైదరాబాద్, వరంగల్ నగరాలలోనే రెండు లక్షల పైచిలుకు క్యాబులు రాత్రింబవళ్ళు ప్రతినిత్యం ప్రయాణాలు సాగించి, ఐటీ రంగ

..మిగతా 2లో



ప్రజాపాలనలో మలుపు తిరిగిన

# యువత భవిత

**ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు**
**నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు**
**ప్రకటన విడుదల చేసిన సిఎం కార్యాలయం**

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): కాంగ్రెస్ ప్రజా పాలనపై తెలంగాణ సీఎంవో నోట్ విడుదల చేసింది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసిందని పేర్కొంది. ప్రజా పాలనలో తెలంగాణ యువత భవిత మలుపు తిరిగిందని, తొలి ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల మేళా నిర్వహించిందని తెలిపింది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసిందని పేర్కొంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటి ఏడాదిలోనే 53 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టింది. గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీ లేక విసిగి వేసారిన నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు తెచ్చింది. అధికారంలోకి

..మిగతా 3లో

# గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు

**ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం**
**7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాల్లో కార్నివాల్**
**అధికారులతో సమీక్షలో డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క**



హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని సూచించింది. అన్ని శాఖల అధికారులు ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు జరపాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా నెల 30న మహబూబ్ నగర్‌లో రైతు దినోత్సవం సభడిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంకల్పించారు. పండుగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించనున్నారు. రాష్ట్రస్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పలు సూచనలు చేశారు. మంత్రులు

..మిగతా 2లో

# అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం



**తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం**
**ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన**
**నాలుగు వారాల గడువు పెడుతూ ఇచ్చిన తీర్పు కొట్టివేత**
**అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సిజె ధర్మాసనం సంచలన తీర్పు**

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌దేనని కూడా స్పష్టం చేసింది. 10వ

..మిగతా 3లో



చెరువుల ఆక్రమణలపై

# హైడ్రా దృష్టి

**అధికారులతో కీలక సమావేశం**
**నిర్వహించిన రంగనాథ్**

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): ఇకపై చెరువులు అన్యాక్రాంతం కాకుండా హైడ్రా చీఫ్ రంగనాథ్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైడ్రా ఈ ఏడాది జూలైలో ఏర్పడిందని.. అర్బన్ డిజాస్టర్స్, ఎంక్రోచ్‌ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. శుక్రవారం బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు కమిషనర్ రంగనాథ్ కీలక సమావేశం నిర్వహించారు. రిటైర్డ్ ఈఎన్సీలు, ఇరిగేషన్ సీఈలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీనియర్ అధికారులతో సమీక్ష సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కనుమరుగైన చెరువులపై సంబంధిత

..మిగతా 2లో

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com




### వేగం మురిపిస్తుంది.. కాని మట్టి కలిపిస్తుంది

జాగ్రత వహిస్తే ప్రయాణం ప్రమోదం
అజాగ్రత్త వల్ల ప్రమాదం
రోడ్డుపై నీ క్రమశిక్షణ
నీకు ఇతరులకు ప్రాణ రక్షణ
నిర్లక్ష్యం వహిస్తే చెల్లించక తప్పదు మూల్యం
ప్రమాదం మృత్యు అంగవైకల్యం
ఈ రోజు రహదారి భద్రత దినం
నెను సయితం కొద్దిగా

- అన్వర్

## లక్షలాది క్యాబ్ డ్రైవర్ల కుటుంబాలపై

# ప్రభుత్వ చూపు పడాలి!

మొదటి పేజీ తరువాయి...

ఉద్యోగులను గమ్యస్థానాలకి చేర వేయడం, సమయానికి ఇంటి దగ్గరికే ఆహారం తెచ్చిపెడుతున్న జొమాటో, స్విగ్గి, ఆన్లైన్లో జుప్టో, బిగ్ బాస్కెట్ సంస్థలలో ఉపాధి పొందుతూ యువత, ఆహార పదార్థాల పార్సిలను మోసుకుపోతూ, ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కుంటూ, ప్రమాదాలకు గురి అవుతూ, ఇంటి దగ్గర భార్య పిల్లలను గుర్తు చేసుకుంటూ, భగవంతుడి పై భారం మోపి నిత్యం నరక యాతన పడుతూ, బ్రతుకు యుద్ధమే చేస్తూ మన డ్రైవర్ల అన్నల దీనాతి దీన పరిస్థితులు వింటుంటే, చూస్తుంటే ఒళ్ళు జలదరించి పోతుంది. దేశంలోనే ఐటీ రంగ నిపుణులు రోజు రోజు కు పెరుగుతున్నారు అంటేనే రాబోయే రోజులలో మన రెండు తెలుగు రాష్ట్రాలు ఏ స్థాయిలో ఉ ండబోతున్నాయో ఇట్టే అర్థమౌతుంది. గొప్పలు చెప్పుకోడానికి అంత బాగానే ఉన్నది, కానీ కుటుంబాల ను వదిలి, పిల్లా పాపల సంతోషాలకు దూరం అవుతు బ్రతుకు జట్కాబండి ని బరువెక్కిన బాధతో మోసుకుపోతున్న క్యాబ్, ఓలా, ఉబర్, ర్యాపిడో ,స్విగ్గి, జొమాటో, డ్రైవర్ అన్నల విషయం గూర్చి రెండు మాటలు చెప్పాలనిపిస్తుంది. అందుకే ప్రభాత సూర్యుడు పత్రిక ప్రత్యేక దృష్టి పెట్టి డ్రైవర్ అన్నల దీన బ్రతుకుల పై సేకరించిన భయంకరమైన వాస్తవ నిజాలను మీ ముందు ఉంచుతున్నది. ప్రభాత




సూర్యుడు పత్రిక ప్రత్యేక చొరువ తీసుకుని గ్రౌండ్ స్థాయిలో కొంతమంది క్యాబ్ డ్రైవర్లతో డ్రైవర్ పాత్ర పోషించి వారి బాధలు, నిత్యం వాళ్ల ఎదుర్కొంటున్న సమస్యలపై యధావిధిగా మీ ముందు ఉంచుతున్నాం. బ్రతుకు రీత్యా వరంగల్ నుంచి వలస వచ్చి హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీ ఏరియాలో క్యాబ్ డ్రైవర్ గా వృత్తి ఎంచుకొని హయత్ నగర్ ఏరియాలో నివాసం ఉంటున్న క్యాబ్ డ్రైవర్ అనిల్ మాట్లాడుతూ ఓలా, ఉబర్ యజమానులు తమ శ్రమను నిట్ట నిలువునా దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఒక రైడ్ కు 400 రూపాయలు వస్తే 200 మాత్రమే యజమానులు తమకు డబ్బులు చెల్లిస్తున్నారని అన్నారు. అందులోనే డీజిల్




తమ బాధలు వినండి మహాప్రభో అంటూ మొర పెట్టుకుంటున్న క్యాబ్ డ్రైవర్ అనిల్

పోయించుకోవాలని, నెలవారీగా వాహన సర్వీసుకు తమ డబ్బులతోనే కారులను కండిషన్ గా చేసుకోవాలని అన్నారు. కొంతమంది కస్టమర్లు క్యాబ్ లను బుక్కు చేసుకొని గమ్యస్థానానికి చేరిన తరువాత తమకు చెల్లించే డబ్బులు ఇవ్వకుండా ఎంతో మంది కష్టమర్లు మోసం చేస్తున్నారని అన్నారు. ఈ విషయమై గతంలో తమ యూనియన్ల తరపున ప్రభుత్వం దృష్టికి, యజమాన్యాల దృష్టికి తీసుకుని పోయినప్పటికీ,తమని సవితి తల్లి పిల్లల లాగా చూస్తున్నారు తప్ప తమకు న్యాయం జరగడంలేదని అన్నారు. కిలోమీటర్ కు పది రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు అని దానితో తమకు ఏమీ మిగలడం లేదని అన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని కిలోమీటర్ కు 25 రూపాయలు ఇప్పించేటట్లు ఓలా, ఊబర్ యజమానులకు మార్గ దర్శకాలను సూచించాలని అన్నారు. పఠాన్ చెరువు రామచంద్రాపురం ప్రాంతంలో క్యాబ్ డ్రైవర్ లలో సీనియర్ గా సేవలందిస్తున్న సాంబశివుడు మాట్లాడుతూ క్యాబ్ డ్రైవర్ల కుటుంబాల పిల్లలకి నాణ్యమైన విద్యను కూడా అందించలేక పోతున్నామని అన్నారు. తమ పిల్లలు క్రీడా రంగంలో మంచి ప్రావీణ్యం ఉన్నప్పటికీ వారి క్రీడలను ప్రోత్సహించే ఆర్థిక స్తోమత లేక పిల్లల ఉత్సాహాన్ని నీరుగారుస్తున్నామని అన్నారు. పౌష్టిక మైన ఆహారాన్ని సైతం అందించలేకపోతున్నామని ఆవేదనతో అన్నారు. పండుగలకు, పబ్బాలకు కుటుంబాలతో దూరం ఉంటూ కుటుంబాల బాంధవ్యాలను, ప్రేమలను నోచుకోలేకపోతున్నామని అన్నారు. తమ క్యాబ్ డ్రైవర్ల దీన



డ్రైవర్ల శ్రమ దోపిడీనీ వివరిస్తున్న సీనియర్ క్యాబ్ డ్రైవర్ సాంబశివుడు

స్థితి పై వెంటనే ప్రభుత్వం స్పందించక పోతే న్యాయస్థానాలు సైతం మానవతా దృక్పథంతో క్యాబ్ డ్రైవర్ల సమస్యలను పెద్ద మనసుతో సుమోటో గా భావించి, ప్రభుత్వానికి ఘాటుగా సూచించాలని, తమ సమస్యల పరిష్కారానికి న్యాయవాదులు, న్యాయస్థానాలు తప్ప వేరొక మార్గం కనబడడం లేదని అన్నారు. ఇప్పటికైనా క్యాబ్ డ్రైవర్ లను ఆర్థిక దోపిడీ చేస్తున్న ఓలా, ఉబెర్ యాజమాన్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి క్యాబ్ డ్రైవర్ లనే కాదు, వారి లక్షల కుటుంబాలను ఆదుకునే చర్యలను చేపట్టి, ఓలా, ఉబర్ యాజమాన్యాలకు మార్గదర్శకాలను సూచించాలని, ఐటీ రంగాల అభివృద్ధికి ఎంతగానో పాటు పడుతున్న క్యాబు డ్రైవర్లను ఆదుకోవాలని 2 తెలుగు రాష్ట్రాల శాస్త్ర, సాంకేతిక రంగాలకు సేవలతో, సేవలస్తున్న మన డ్రైవర్ల అన్నల కుటుంబాలను ఆదుకునే దిద్దుబాటు చర్యలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదలు పెట్టాలని, ప్రభుత్వ పెద్దలు ఈ విషయంలో వెంటనే స్పందించి ఆయా కుటుంబాల ఆటో డ్రైవర్లకు మనో ధైర్యాన్ని నింపుతూ డ్రైవర్ల వృత్తిని చేపట్టిన లక్షలాది డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభాత సూర్యుడు పత్రిక సైతం ప్రభుత్వానికి సూచిస్తున్నది.

# గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు

మొదటి పేజీ తరువాయి...

ఉత్తమ్, పొంగులేటి, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా, ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విప్లవాత్మక పథకాల అమలు, కార్యక్రమాలను రాష్ట్రంలోని ప్రతి గడప గడపకు చెర వేసేలా విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం నేడు సాయంత్రం సచివాలయంలో సమావేశమైంది. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ- సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ శాఖల కార్యదర్శులు, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం సందర్భంగా ప్రజా విజయోత్సవాలు ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. హైదరాబాద్ లోని ఎల్.బీ స్టేడియంలో పాఠశాల విద్యార్థుల దినోత్సవం, వరంగల్ లో మహిళా దినోత్సవం కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, అదేవిధంగా ఈనెల 30 వ తేదీన మహబూబ్ నగర్ లో రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్టు వివరించారు. అదేవిధంగా డిసెంబర్ 7, 8, 9 తేదీలలో హైదరాబాద్ ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ మూడు రోజుల ఉత్సవాలలో మహిళలు, పిల్లలు, పౌరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే, ప్రతీ జిల్లాలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా జరుగుతున్నాయని, అదేవిధంగా ప్రతీ గ్రామ స్థాయి నుండి, మండలాలు, జిల్లా స్థాయి వరకు ఈ ప్రజా విజయోత్సవాలు పండగ వాతావరణంలో నిర్వహించాలని తెలియచేసారు. ప్రతీ శాఖలో ఈ సంవత్సర కాలంలో అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలపై అంతర్గతంగా వేడుకలు నిర్వహించుకోవాలని డిప్యూటీ సి.ఎం ఆదేశించారు. ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విజయాలను ప్రతీ వ్యక్తికీ చేరవేసేలా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను విస్తృత స్థాయిలో ఉ పయోగించుకోవాలన్నారు. గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ బడులలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది పాలనలో సాధించిన విజయాలను సక్సెస్ స్టోరీలను తమ వెబ్సైట్లో, సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న దాదాపు 70 లక్షల స్వయం సహాయక మహిళలకు సున్నా వడ్డీ పథకం, బ్యాంకు లింకేజీలు, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తదితర మహిళా సాధికారత పథకాల వివరాలన్నీ వారికి చేరవేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ విజయాలపై ప్రత్యేకంగా రూపొందించిన హోర్డింగులు, షార్ట్ ఫిలిం లు, తదితర ప్రచార అంశాలను హోర్డింగులు, ప్రకటనలు, సోషల్ మీడియాలా ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో ఉన్న దాదాపు 25 వేల ఆర్టీసీ బస్సుల పై ఈ హోర్డింగులు ఏర్పాటు చేయాలను అన్నారు. ప్రధానంగా ప్రభుత్వ గ్యారెంటీలలో భాగంగా అమలు చేస్తున్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 500 లేక్ గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ కవరేజి పెంపు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ విషయా సంస్థల ఏర్పాటు తదితర పథకాలపై పాఠశాల విద్యార్థులు వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, ఈ ప్రజా విజయోత్సవాలు పురస్కరించుకొని రాష్ట్రంలో నర్సింగ్, పారా మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం, 200 విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభం, 9007 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందచేయడం, ఆరు ప్రధాన పాలసీలను ముఖ్యమంత్రి గారిచే ప్రారంభించుకోవడం తదితర కార్యక్రమాలను కూడా చేపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రజా విజయోత్సవాలా నిర్వహణపై వివిధ శాఖల కార్యదర్శుల సలహాలు, సూచనలను డిప్యూటీ సి.ఎం స్వీకరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు నవీన్ మిట్టల్, శైలజా రామయ్యర్, శ్రీధర్, క్రిస్టినా జోంగ్తు, హోంశాఖ ముఖ్య కార్యదర్శి రవీ గుప్తా, హైదరాబాద్, సైబరాబాద్ నగర పోలీస్ కమిషనర్లు సి.వీ ఆనంద్, మొహంతి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హరీష్, ÷ర్సైర్వీసుల డీజీ నాగి రెడ్డి, సి.ఎం. ఓ అధికారులు షా నవాజ్ కాసీం, మాణిక్ రాజ్, శ్రీనివాసులు, శ్రీరామ్ కర్రీ వివిధ శాఖల కార్యదర్శులు ఉన్నతాధికారులు హాజరయారు.

## భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

మొదటి పేజీ తరువాయి...




ప్రదర్శిస్తుండటాన్ని హృదయపూర్వకంగా అభినం దిస్తు న్నానని తెలిపారు. భారతదేశ ఆధ్యాత్మిక భావనలు, కళలు, సంగీతలు, విద్య, వైద్య విధానాలు ప్రపంచ వ్యాప్తంగా గౌరవాన్ని పొందాయన్నారు. ప్రపంచానికి మనం జ్ఞాన దర్శనం చేశామన్నారు. ప్రపంచమంతా ప్రస్తుత సమయంలో మళ్లీ భారతదేశ జ్ఞానాన్ని పంచా ల్సిన అవసరం ఏర్పడింది. విదేశీ శక్తులు శతాబ్దాలుగా మన మీద జులూం ప్రదర్శిం చాయి. మన సంస్కృతిని, భాషను, సంప్రదా యాలను, ఆచార వ్యవహారాలను విధ్వంసం చేశాయి. మనలో ఐకమత్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని తెలిపారు. మనలో బానిస మూలాలను చొప్పించారన్నారు. కానీ మన దేశ ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ.. వీటిని నిరంతరం జీవింపజేశారన్నారు. ఇకపైనా వీటిని కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారతదేశం బానిసత్వ మూలాలను తొలగించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజ్ పథ్ పేరు కర్తవ్యపథ్ మారిందన్నారు. దర్బార్ హాల్ పేరు.. గణతంత్ర మండప్ గా మార్చామన్నారు. ఇది బానిసత్వ ఆలోచనలను తొలగించే దిశగా జరుగుతున్న ప్రయత్నం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. ఇటీవల.. ఓ హైకోర్టులో మహిళా జడ్జి విగ్రహాన్ని ప్రారంభించారన్నారు. కానీ ఆ విగ్రహం కళ్లకు నల్లని గంతల కట్టలేదని, ఇది మనం సాధిస్తున్న మార్పుకు సంకేతం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు. ఐకమత్యం, సమరసతే మన సభ్యత.. మన భవిష్యత్తు అన్నారు. ఈ దిశగా మనమంతా కలిసి పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. లోక్ మంథన్ కార్యక్రమం అనంతరం బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుగు ప్రయాణం అయ్యారు. నేటితో రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన ముగిసింది.

## చురుకుగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులు

### పరిశీలించిన సీఎం రేవంత్

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులు చురకుగా సాగుఉతన్నాయి. డిసెంబర్ 9న విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం చురుకుగా సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలో పనులు జరుగుతున్న తీరును పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## చెరువుల ఆక్రమణలపై హైడ్రా దృష్టి

మొదటి పేజీ తరువాయి...

శాఖ అధికారులతో మాట్లాడారు. చెరువులకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను అధికారులు నిర్ణయించారు. 'ఐఎండీ 1875లో ఏర్పడింది. హైడ్రా జీహెచ్‌ఎంసీలో భాగం కాదు. ఇది వరకు ఈవీడీఎం పేరుతో జీహెచ్‌ఎంసీలో భాగంగా ఉండేది.. అప్పుడు ఐఏఎస్‌లు, కమిషనర్లు ఉండేవారు. ఇప్పుడు సెపరేట్ వింగ్‌గా ఏర్పడింది. హైడ్రాకు మొదటి కమిషనర్‌గా ఉండటం సంతోషంగా ఉంది.దేశంలోనే మొదటి సారి హైడ్రా తీసుకొచ్చారు. కేవలం జీహెచ్‌ఎంసీలో మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న మరో 27 మునిసిపాలిటీల పరిధిలో హైడ్రా పనిచేస్తుంది.. వాటర్ బాడీస్, గవర్నమెంట్ ల్యాండ్స్, పబ్లిక్ అసెట్స్, లేక్స్ ఆక్రమణలకు గురవుతున్నాయి.. వాటికోసం హైడ్రా పనిచేస్తుంది. హైదరాబాద్ అంటేనే గొలుసు కట్టు చెరువులు.. ఒక చెరువుకు మరో చెరువుకు కనెక్టివిటీ ఉండేది..ఇప్పుడు కనెక్టివిటీ లేదు. నాలాలు కూడా సరిగా లేవు. గట్టి వర్షం పడితే ముంపుకు గురవుతాయి..దివి సీమ ఉప్పెన వచ్చినప్పుడు 10వేల మంది చనిపోయారు. పేదరికం వల్ల చాలామంది ముందస్తు సమాచారం లేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయారు.'ఐఎండీ వల్ల ముందే ఊహించ గలుగుతున్నారు.. డిజాస్టర్స్‌లో కూడా మార్పులు వస్తున్నాయి..దేశంలో అర్బనైజేషన్ పెరుగుతుంది.తెలంగాణలో అర్బనైజేషన్ పెరుగుతుంది. వెహికిల్ పాపులేషన్ 80 లక్షలుగా ఉంది. సిటీ ట్రాఫిక్ అడిషినల్ సీపీగా కూడా ఉన్నాను. 2, 3 సెంటిమీటర్ల వర్షం పడితే మూడు, నాలుగు గంటలు ట్రాఫిక్ జామ్ అవుతుంది. మెట్రో సిటీలలో వాతావరణ మార్పులు ఎక్కువగా ఉన్నాయి. క్లౌడ్ బరస్ట్ కూడా పెరుగుతున్నాయి. నాలాలు, చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి.. వర్షం పడినప్పుడు వరద నీరు ఇంకడానికి చాలా సమయం పడుతుంది. సాయంత్రం 4, 5 గంటలకు వర్షం పడితే భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.. ఆ నీరు ఇంకడానికి మార్గాలు లేవు.. సిటీలో 150 వాటర్ లాగింగ్స్ ఉన్నాయి. అర్బన్ డిజాస్టర్‌ల మీద ఫోకస్ పెట్టాలి.157 ఏడబ్ల్యూఎస్ స్టేషన్స్ ఉన్నాయి.. ఇంకా కావాలి. ప్రతి 15నిమిషాలకు బెంగుళూరులో ఏడబ్ల్యూఎస్ స్టేషన్‌ల నుంచి డేటా కలెక్ట్ చేస్తారు.. మనం కూడా దీనికి మారాలి. సిటీలో వెదర్ రెడర్స్ కావాలి..జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి హిల్ ఏరియాల్లో పెట్టాల్సిన అవసరం ఉంది. వెదర్ అలర్ట్స్ స్పెసిఫిక్‌గా ఉండాలి. ఇక్కడ వర్షం పడుతుందని కాకుండా ఇక్కడ పడదని చెప్పేలా వెదర్ అలర్ట్స్ ఉండాలి. వర్షాలు పడుతున్నపుడు గంటల తరబడి ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడం వల్ల ఎకనామికల్ లాస్ కూడా ఏర్పడుతుంది..హైడ్రా, ఐఎండీతో కలిసి పనిచేస్తుంది. అర్బన్ డిజాస్టర్స్ కో సంబంధించి ఐఎండీతో కలిసి పనిచేస్తుంది. నేను మెకానికల్ ఇంజనీర్‌ని, అయినా వీటి గురించి తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాను. ప్రజలు వెదర్ అలర్ట్స్‌ని సీరియస్‌గా తీసుకునేలా హైడ్రా పని చేస్తుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



## ముగిసిన రాష్ట్రపతి పర్యటన

### బేగంపేటలో గవర్నర్ తదితరుల వీడ్కోలు

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము రెండు రోజుల హైదరాబాద్ పర్యటన ముగిసింది. రెండురోజులపాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్రపతి తిరిగి రాజధాని ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మా, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

# ప్రజాపాలనలో మలుపు తిరిగిన యువత భవిత

మొదటి పేజీ తరువాయి...

వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేపట్టారు. అప్పటివరకు పెండింగ్ లో ఉన్న పరీక్షలు, ఫలితాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం తొలిగించిందని తెలిపింది. పదేండ్లుగా ఉద్యోగాల భర్తీ లేనందున యువత నష్టపోకుండా టీజీపీఎస్సీ నియామకాలకు వయో పరిమితిని సడలించింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రద్దయినవి.. వాయిదా పడ్డవి.. పెండింగ్ లో పెట్టిన ఫలితాలన్నింటినీ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించింది. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వార్షిక జాబ్ క్యాలెండర్ ను ప్రకటించింది. క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిరంతర పక్రియగా నిర్వహించే వినూత్న విధానాన్ని అమల్లోకి తెచ్చింది. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలో ఒకేసారి డీఎస్సీ వేసి 7857 టీచర్ పోస్టులు భర్తీ చేస్తే? కొత్త ప్రభుత్వం కేవలం పది నెలల వ్యవధిలోనే 11062 పోస్టులతో మెగా డీఎస్సీ 2024 నిర్వహించింది. జులైలో పరీక్షలు నిర్వహించి, రికార్డు వేగంతో సెప్టెంబర్ 30వ తేదీన ఫలితాలను వెల్లడించింది. ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. వీరిలో 10006 మంది ఉద్యోగాల్లో చేరారు. రెసిడెన్షియల్ సొసైటీల పరిధిలో టీజీటీ, పీజీటీ, జూనియర్



లెక్చరర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులన్నీ కలిపి.. కొత్త ప్రభుత్వం 8,304 మందికి నియామక పత్రాలను అందించింది. పేపర్ లీకేజీతో గందరగోళంగా మారిన గ్రూప్ 1 పరీక్షను కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసింది. 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. షెడ్యూలు ప్రకారం నవంబర్ లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసింది. టీజీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఈ ఏడాదిలో 3,393 ఉద్యోగ నియామకాలు చేపట్టింది. ఇరిగేషన్ విభాగంలో 687 మంది ఏఈఈలకు, రవాణా శాఖ పరిధిలో 96 మంది ఏఎంవీఐలకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్వయంగా నియామక పత్రాలు అందించారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన గ్రూప్ 4 తుది ఫలితాలను టీజీపీఎస్సీ వెల్లడించింది. మొత్తం 8143 మంది ఎంపికైన అభ్యర్థులకు ప్రజా ప్రభుత్వం తొలి విజయోత్సవాల సందర్భంగా నియామక పత్రాలు అందించనుంది.? పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా కానిస్టేబుల్ పోస్టుల నియామకాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం అధిగమించింది. ఎంపికైన 16067 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించింది. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు అధ్వర్యంలో 7094 మంది స్టాఫ్ నర్సుల నియామకాలు విజయవంతంగా పూర్తి చేసింది. వీరిలో 6956 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చింది. ఇటీవలే 1,284 ల్యాబ్ టెక్నిషియన్, 2,050 నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్ నర్స్) పోస్టులు, 633 ఫార్మసిస్ట్ (గ్రేడ్ 2) పోస్టుల భర్తీ నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. మొత్తం 5378 పోస్టుల నియామకాలు వివిధ దశల్లో ఉన్నాయని నోట్ లో పేర్కొంది.



## మధ్యాహ్న భోజనంను తనిఖీ చేసిన మండల తహసిల్దార్ ధ్రువ కుమార్

చిలుకూరు (ప్రభాత సూర్యుడు) చిలుకూరు మండల పరిధిలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను శుక్రవారం మధ్యాహ్న భోజనమును తాసిల్దార్ ధ్రువ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు .మధ్యాహ్న భోజనంను, డైనింగ్ హాల్ ను పాఠశాల ఆవరణమును, బియ్యమును, వంటగదిని పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మంత్రిప్రగడ సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ రాంబాబు

చిలుకూరు (ప్రభాత సూర్యుడు) మండల కేంద్రం చిలుకూరులో మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను శుక్రవారం జాయింట్ కలెక్టర్ రాంబాబు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని అన్నారు. కేంద్రాల వద్దకు వచ్చే రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. రైతులకు బోనస్ రూ .500 రూపాయలు ఇస్తుందని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధ్రువ కుమార్, ఆర్ఐ మంత్రిప్రగడ సీతయ్య, ఏవో శ్రీధర్, ఏ ఈ ఓ శిరీష, సిసి స్వరూప, ఐకెపి నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.




## పెద్ద కోరుకొండిలో దివ్యాంగులకు ఉచితంగా బస్సు పాసులు పంపిణీ చేసిన సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి

### డాక్టర్ వేము.గంగరాజు సేవలు అభినందనీయం

కల్లూరు -ప్రభాత సూర్యుడు: మండల పరిధిలో పెద్ద కోరుకొండి గ్రామంలో దివ్యాంగులందరికీ ఉచితంగా బస్సు పాసులను ప్రతి సంవత్సరం అందజేస్తున్న డాక్టర్ వేము గంగరాజు సేవలు అభినందనీయమని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం పెద్ద కోరుకొండి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ ఆధ్వర్యంలో డాక్టర్ వేము గంగ రాజు ఆర్థిక సహాయంతో అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా ఆర్టీసీ బస్ పాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులందరూ బస్సు పాసులతో పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ డీలక్స్ బస్సులలో 50% రాయితీతో ప్రయాణించవచ్చునని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో అర్హులైన దివ్యాంగులందరికీ తన సొంత ఖర్చులతో బస్ పాసులను అందజేస్తున్న డాక్టర్ వేము. గంగరాజు ని ఈ సందర్భంగా ఆమె అభినందించారు. పెద్ద కోరుకొండ గ్రామంలో అర్హులైన దివ్యాంగులు అందరూ గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి ఆర్టీసీ వారు అందించే 50% రాయితీతో కూడిన బస్సు పాసులను ఉచితంగా తీసుకుని వెళ్లారు. దివ్యాంగుల అందరికీ సందర్భంగా దాత అయిన వేము గంగరాజు కి మరియు వారి తల్లి మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ కి, వేము ఇసాక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర.ఆనందరావు, కంచి సాంసన్, దివ్యాంగుల గ్రామ అధ్యక్షులు వేమిరెడ్డి జానారెడ్డి, వడ్రానపు హరికృష్ణ, బెజవాడ నరసింహ, వేము మరియదాసు, బెజవాడ అలివేలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు కోటలు చేతలు గడప దాటల్లేదు

### మాజీ మంత్రి హరీష్ రావు ఏద్దేవా

ఖమ్మం -ప్రభాత సూర్యుడు: ఖమ్మంలో జరిగిన రైతు ధర్నా లో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. బోనస్ మాట బోగస్ అయింది మద్దతు ధర కూడా రావట్లేదు. 6500 రూపాయలు కూడ మద్దతు ధర పత్తికి రాలేదు. పత్తి ప్రతి క్వింటాకు రైతుకు 1500 నష్టం వాటిల్లుతుంది. లక్షా ఇరవై వేల మెట్రిక్ టన్నులు కూడా పత్తి కొనలేదు మొత్తం దళారులకే పోతుంది. ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టడం కుట్రలు చేయడం తప్ప కాంగ్రెస్ చేసింది జీరో. వరి,పత్తి పంట దళారుల పాలు అవుతుంది ప్రభుత్వం ఏమి చేస్తోంది. రైతు బంధు లేని రుణమాఫీ లేని మద్దతు ధర లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు పత్తికి గరిష్టంగా 11 వేలు కనిష్టంగా 9 వేలు ధర పలికింది.. ఇప్పుడు ఎందుకు ధర తగ్గింది. పత్తి రైతులకు మద్దతు ధర రావాలి 500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం ను డిమాండ్ చేస్తున్నాం. సిసిఐ రైతుల దగ్గర కొనట్లేదు దళారుల దగ్గర కొంటున్నారు. మిర్చి కి 13 వేలు కూడా రాటల్లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు కోటలు చేతలు గడప దాటల్లేదు. జిల్లా మంత్రులు ఆధిపత్యం కోసం బాగా బిజీ అయ్యారు. ప్రజా సమస్యలను గాలి కొదిలి గొప్పలుకు పోతున్నారు. సన్నాలకు బోనస్ కూడా ఇవ్వట్లేదు. ఖమ్మం జిల్లాలో సన్నాలు 4 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం పండింది. ఒక్క రైతుకు అయినా బోనస్ ఇచ్చారా మొత్తం దళారులు కొంటున్నారు. ఆంధ్రా దళారులు వరి ధాన్యం కొనుక్కొంటున్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వాళ్ళ కమిషనర్ మాటలకే తేడా ఉంది అని ఈ సందర్బంగా తెలియచేసారు.

## రామాపురం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు

చిలుకూరు (ప్రభాత సూర్యుడు): తెలుగు జాతి యొక్క కీర్తిని, తెలుగు వారి యొక్క ఔన్నత్యాన్ని, తెలుగువారి యొక్క గొప్పతనాన్ని దేశం నలుమూలల వ్యాప్తి చేసి,తెలుగువారి కౌంట్ ఒక ప్రత్యేక గుర్తింపుని ఒక ప్రత్యేక గుర్తింపుని తీసుకొచ్చిన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ. డాక్టర్ నందమూరి తారక రామారావు గారి విగ్రహం ధ్వంసం చేయడం అనేది చాలా హేయమైన చర్య, ప్రజాస్వామ్యంలో ఇలాంటి సంఘ విద్రోహ చర్యలను ఖండిస్తూ ఆ మహనీయుడు విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుల్ని పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరుతున్నాం.

ఇట్లు. తెలుగుదేశం పార్టీ
రామాపురం.





## రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్న సందర్భంగా విజయోత్సవ కళాయాత్ర

### జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో.

కల్లూరు-ప్రభాత సూర్యుడు: మండలంలో కల్లూరు చెన్నూరు పుల్లయ్య బంజర వివిధ గ్రామాలలో సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజా పాలన విజయోత్సవ కళాయాత్ర యాత్ర నిర్వహిస్తున్నారు. 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ హాస్టల్ల విద్యార్థిని విద్యార్థులకు మేస్ ఛార్జిల పెంపు మొదలగు అంశాలపై అంశాలపై కాల్వకట్ట జాన్ టి ఎస్ ఎస్ కళాబృందం కళారూపాలతో అవగాహన కల్పిస్తుంది. ఈ కార్యక్రమంలో కళాకారులు నలగాటి సుధాకర్, పరకాల అజయ్, మాచర్ల కృష్ణ, బంక భద్రయ్య, పిడియాల లక్ష్మయ్య, కొండ్రుజ్యోతి పాల్గొన్నారు

## అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

మొదటి పేజీ తరువాయి...

షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. భారాస తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబరు 9న దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి వి. నరసింహాచార్యులు దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది. దీంతో జంపింగ్ జంపాగ్‌లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పారటీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకునేలా అదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం వినోద్ కుమార్‌కు సింగిల్ బెంచ్ ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఆదేశాలను సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ చేశారు. అసెంబ్లీ కార్యదర్శి రిట్ అప్పీల్‌పై హైకోర్టు తీర్పు ప్రకటించింది. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు డివిజన్ బెంజ్ స్పష్టం చేసింది. స్పీకర్‌కు ఏలాంటి నిర్దుష్ట సమయం అంటూ లేదని హైకోర్టు తేల్చిచెప్పింది. తగిన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు కొట్టేవేసింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై 10వ షెడ్యూల్ ప్రకారం నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు సీజే ధర్మాసనం సూచించింది

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# ఫిరాయింపులపై స్పీకర్ చర్య తీసుకోవాలి

### లేదంటే సుప్రీంను ఆశ్రయిస్తాం: కెటిఆర్

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై శాసనసభాపతి నిర్ణయం తీసుకోకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. అనర్హత పిటిషన్ల విషయమై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని బెంచ్ తీర్పుపై ఆయన స్పందించారు. మొన్నటి వరకు సభాపతిని ఆదేశించే అధికారం కోర్టుకు లేదని వాదించారని కేటీఆర్ గుర్తు చేశారు. రీజనబుల్ పీరియడ్‌లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు సీజే స్పష్టం చేశారని, రీజనబుల్ పీరియడ్ అంటే మూడు నెలలు అని మణిపూర్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో స్పష్టంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఆదానీతో మోడీది ఆర్థిక బంధం

### ఆదానీని వెంటనే అరెస్ట్ చేయాలి.. తెలంగాణలో ఆదానీకి ఇంచు భూమి ఇవ్వలేదు

### కెటిఆర్ వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ మండిపాటు

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): దిగ్గజ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ లంచం వ్యవహారం తెలంగాణ రాజకీయాలను వేడెక్కిస్తోంది. అదానీ అంశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. అలాగే ప్రధాని మోదీపైనా నిప్పులు చెరిగారు. స్కిల్ యూనివర్సిటీకి అదానీ నుంచి తెలంగాణ సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అని కేటీఆర్ ప్రశ్నించడంపై మహేశ్ గౌడ్ స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి కేటీఆర్ విరాళం ఇచ్చినా తీసుకుంటామంటూ ఆయన చురకలు అంటించారు.అదానీ కుంభకోణాన్ని అమెరికా అధికారులు బట్టబయలు చేసినందున వెంటనే అతన్ని అరెస్టు చేయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. అదానీ దాదాపు రూ.2వేల కోట్ల మేర లంచాలు పంచారు. ఆయన అవినీతిపై రాహుల్‌గాంధీ ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ స్పందించలేదు. అర్హత లేకపోయినా అదానీకి రూ.వేల కోట్ల రుణాలు ఇచ్చారు. ప్రధాని మోదీ అండతో అనేక విమానాశ్రయ కాంట్రాక్టులు చేజిక్కించుకుని అవినీతి సామ్రాజ్యం స్థాపించారని అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అదానీపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపేందుకు తక్షణమే జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) ఏర్పాటు చేయాలని కోరారు. 2014 తర్వాత అదానీ సంపద ఎలా పెరిగిందో చూశాం. రూ.100 కోట్ల అవినీతి జరిగిందని చెప్పి సీఎంలను జైల్లో వేశారు. రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడిన అదానీపై చర్యలేవని మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రశ్నించారు. అదానీకి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇంచు భూమి ఇవ్వలేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తెలిపారు. నేరం రుజువైతే అదానీతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకుంటామని ఆయన తేల్చి చెప్పారు. అదానీ అరెస్టయితే




ప్రధాని మోదీ రాజీనామా తప్పదని టీపీసీసీ చీఫ్ జోస్యం చెప్పారు. అదానీ ఆర్థిక నేరంలో మోదీకీ భాగస్వామ్యం ఉందంటూ మహేశ్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. అదానీని వెంటనే అరెస్టు చేయాలని, లంచం అంశంపై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదానీ అరెస్టయితే అనేక అంశాలు బయటకి వస్తాయని చెప్పుకొచ్చారు. మోదీ ప్రభుత్వంలో ఆయన వేల కోట్ల లబ్ది పొందారని, అదానీ ఆగడాలపై రాహుల్ ఎన్నిసార్లు ప్రశ్నించినా మోదీ కనీసం స్పందించలేదని మహేశ్ గౌడ్ మండిపడ్డారు. అర్హత లేకున్నా అదానీ రుణాలు పొందారని, ఆయన వల్ల ప్రజలపై పెను భారం పడిందని ఆగ్రహించారు. అనేక దేశాలనూ అదానీ మోసం చేశారంటూ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కెన్యా దేశం మాదిరిగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదానీతో చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. అదానీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ.. ఢిల్లీలో ఒకలా తెలంగాణలో మరోలా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. అదానీ అవినీతిపరుడు అయినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నీతిపరుడు ఎలా అవుతాడో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుంచి రేవంత్ రెడ్డి సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అంటూ ప్రశ్నించారు. కోహినూరు హోటల్లో మంత్రి పొంగులేటి, అదానీ రహస్య సమావేశం నిజం కాదా అంటూ ధ్వజమెత్తారు. అదానీతో దేశానికి నష్టమైతే తెలంగాణకు నష్టం కాదా అంటూ ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే అదానీతో తెలంగాణ సర్కార్ చేసుకున్న ఒప్పందాలు వెంటనే రద్దు చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మహారాష్ట్ర వెళ్లి అదానీని గజదొంగ అని చెప్పిన రేవంత్.. తెలంగాణలో మాత్రం ఆయనకు గజమాల వేశారంటూ ధ్వజమెత్తారు.



# బైడెన్ నిర్ణయం వ్యూహాత్మక తప్పిదమా?


అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ అధికార బాధ్యతలు చేపట్టనున్న వేళ రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం మరింత ముదిరింది. తాజా పరిణామాలు యావత్ ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే యుద్ధం కారణంగా రెండు దేశాలు భారీగా నష్టపోయినా... ఎవరు తగ్గేదే లేదంటున్నారు. రష్యా కూడా ఉత్తర కొరియా నుంచి వేలాది మంది సైనికులను దిగుమతి చేసుకుంటోంది. వారిని ఉక్రెయిన్ సరిహద్దుల్లో మోహరిస్తోంది. ఉక్రెయిన్‌పై భీకర దాడులకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రష్యా తీరుతో ఉక్రెయిన్ కూడా ఎక్కడా వెనక్కి తగ్గటం లేదు. ఉక్రెయిన్, దాని మిత్రపక్షాలు కొత్త వ్యూహాలను రెడీ చేస్తున్నాయి. ఉక్రెయిన్‌కు అందజేసిన లాంగ్ రేంజ్ మిస్సైళ్ల వాడకంపై ఇప్పటిదాకా ఉన్న పరిమితులను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సడలించారు. రష్యా భూభాగంలోకి మరింత ముందుకు చొచ్చుకెళ్లి దాడులు చేసేందుకు తాజాగా అనుమతి ఇవ్వడంతో ఈ యుద్ధం పతాక స్థాయికి చేరుకుంది. తాను పదవి నుంచి దిగిపోయే లోపు ట్రంప్ ను ఇరుకున పెట్టడమే బైడెన్ వ్యూహంగా కనిపిస్తోంది. జో బైడెన్ అనుమతితో ఇప్పటికే ఉక్రెయిన్ దళాలు రష్యా భూభాగంలోకి క్షిపణులను ప్రయోగిస్తున్నాయి. అమెరికా, యూకే మిస్సైల్ సిస్టమ్‌ను రష్యాపై ప్రయోగిస్తోంది. దీనివల్ల రష్యాకు భారీగా నష్టం జరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఉక్రెయిన్- రష్యా యుద్ధానికి ముగింపు పలుకుతానని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే ట్రంప్ ప్రత్యర్థి అయిన జో బైడెన్ యుద్ధాన్ని మరింత ఉధృతం చేసే దిశగా నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. శత్రుదేశంపై కేవలం మాటలతో దాడులు చేయలేమని తెలిపారు. కొన్ని విషయాలు నోటితో చెప్పలేమని, క్షిపణులే మాట్లాడుతాయని పేర్కొన్నారు. అమెరికా సహా పశ్చిమదేశాలు ఇచ్చిన కీలక ఆయుధాలను రష్యాపై ప్రయోగించడానికి అనుమతి ఇవ్వాలంటూ జో బైడెన్‌పై కొన్ని నెలలుగా ఒత్తిడి వచ్చింది. ఆ ఒత్తిడికి తలొగ్గి ఆయన అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. అదే సమయంలో డొనాల్డ్ ట్రంప్‌ను ఇరుకున పెట్టాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. అమెరికా సరఫరా చేసిన క్షిపణులను రష్యాపై ప్రయోగించడానికి అధ్యక్షుడు జో బైడెన్ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంపై రష్యా ఆగ్రహం వ్యక్తం చేశాయి. రెచ్చగొట్టే చర్యలు మానుకోవాలని హెచ్చరించింది. లేదంటే తమ నుంచి తీవ్రమైన ప్రతిచర్య ఉంటుందని రష్యా అధ్యక్షుడు పుతిన్ అమెరికా, నాటో దేశాలను తీవ్ర స్వరంతో హెచ్చరించారు. మరోవైపు, పదవి నుంచి వైదొలుగుతున్న సమయంలో ప్రెసిడెంట్ బైడెన్ తీవ్ర నిర్ణయాలు తీసుకోవటం పట్ల ప్రపంచ వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చివరకు ఆయన వ్యూహం బెడిసికొడుతుందని పలువురు అంతర్జాతీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అటానమస్ కాలేజీల వెనక అక్రమ దందా

ఇటీవలి కాలం వరకు ఇంజనీరింగ్ కళాశాలకు యూజీసీ స్వయం ప్రతిపత్తి హోదా దక్కితే ఘనంగా చెప్పుకొనేవారు. అయితే, జేఎన్‌టీయూహెచ్ పరిధిలో ఇప్పుడా హోదాలేని కళాశాలలను వేళ్లపై లెక్కపెట్టొచ్చు. ప్రస్తుతం దాని పరిధిలో ఉన్న విద్యా సంస్థల్లోని 62 శాతం ఇంజినీరింగ్ కళాశాలలకు అటానమస్ హోదా ఉండటం గమనార్హం. అందులో సగం వరకు గత మూడేళ్ల కాలంలోనే సాధించాయి. వీటికి నో అబెక్షన్ సర్టిఫికేట్ (ఎన్‌వోసీ)ను, తుది అనుమతి పత్రాల జారీ క్రతువులో రూ.కోట్లు చేతులు మారాయనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. స్వయం ప్రతిపత్తి కళాశాలలకు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి డిమాండ్ ఉండటంతో కళాశాలలు గత మూడేళ్లలో స్వయంప్రతిపత్తి హోదా కోసం యూజీసీకి పెద్ద ఎత్తున్న దరఖాస్తులు చేసుకున్నాయి. కళాశాలల్ని అటానమస్‌గా ఎదిగేలా ప్రోత్సహించే లక్ష్యంతో యూజీసీ న్యాక్ గ్రేడ్, ఎన్‌బీఏ గుర్తింపు తదితర పలు అంశాలకు సంబంధించి పాయింట్లను తగ్గించింది. గతంలో అటానమస్ రావాలంటే న్యాక్ 'ఏ', ఆపై గ్రేడ్ ఉండాల్సి వచ్చేంది. దాన్ని యూజీసీ బీ గ్రేడ్‌కు కుదించడంతో ఇంజినీరింగ్ కళాశాలలు పోటాపోటీగా దరఖాస్తు చేసుకున్నాయి. ఈ డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని... ఆ సమయంలో జేఎన్‌టీయూహెచ్‌లో అత్యున్నత హోదాలో ఉన్న ఒకరు సొమ్ము చేసుకున్నారన్న ఆరోపణలున్నాయి. ఎన్‌వోసీ, కన్ఫర్‌మెంట్ ఇచ్చేందుకు ఒక్కో కళాశాల నుంచి రూ.18 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం. హైదరాబాద్ నగర శివారులోని ఓ కళాశాల సంబంధిత మొత్తాన్ని ముట్టజెప్పని కారణంగా... దాని బోర్డ్ ఆఫ్ స్టడీస్(బీవోఎస్) తదితర కమిటీల నియామక ప్రక్రియను నెలలపాటు పెండింగ్‌లో పెట్టినట్లు సమాచారం. ఈ విషయం గత ప్రభుత్వంలోని ఓ నేత దృష్టికి వెళ్లినా ఆయన సైతం ఏమీ చేయలేకపోయారని, దాంతో ఆ కళాశాల సంబంధిత మొత్తాన్ని ముట్టజెప్పినట్లు తెలిసింది. ప్రస్తుతం జేఎన్‌టీయూహెచ్ పరిధిలో 137 ఇంజినీరింగ్ కళాశాలలు ఉండగా... వాటిల్లో 85కిపైగా కళాశాలలకు యూజీసీ అటానమస్ హోదా ఉన్నవే.




అందులో గత మూడేళ్లలో ఇచ్చినవే 40 వరకు ఉండటం గమనార్హం. పైకి చూస్తే అన్ని కళాశాలలకు న్యాక్ గ్రేడ్ ఉందని, నిబంధనల ప్రకారమే ఎన్‌వోసీ, కన్ఫర్‌మెంట్ ఇచ్చినట్లుగా కనిపిస్తుంది. కానీ, విద్యార్థులు నాసిరకం కళాశాలలుగా చెప్పుకొనే వాటికి సైతం అటానమస్ హోదా దక్కడం గమనార్హం. యూజీసీ మాత్రం కళాశాల యాజమాన్యం పంపిన వివరాలు, సంబంధిత వర్సిటీ ఎన్‌వోసీ ఆధారంగా అటానమస్ ఇస్తూ వస్తోంది. అటానమస్ అనుమతితోపాటు సీట్ల పెంపు, కొత్త సీట్లు తదితర అంశాలకు సంబంధించి ఇష్టారాజ్యంగా ఎన్‌వోసీలు ఇవ్వడాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. వీటిపై విచారణ జరిపించాలని భావిస్తోంది. త్వరలోనే విచారణ కమిటీ వస్తుందని ఇటీవల జేఎన్‌టీయూహెచ్‌లో జరిగిన సమావేశంలో ఇన్‌ఛార్జి వీసీ, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం చెప్పినట్లు తెలిసింది. గతంలో కొన్ని కళాశాలలకు ఎన్‌వోసీలు మంజూరు చేయగా... ఇప్పుడు వాటిలోని ఆరేడు కళాశాలలకు తుది అనుమతి ఇవ్వడానికి ఆయన నిరాకరించినట్లు సమాచారం. నాసిరకం కాలేజీలకు స్వయంప్రతిపత్తి ఇస్తే నాణ్యత తగ్గిపోతుందని ఆయన భావిస్తున్నారు. మరోవైపు వచ్చే విద్యా సంవత్సరానికి(2025-26) కళాశాలలకు అనుమతులపై ఏఐసీటీఈ నోటిఫికేషన్ జారీ చేయడంతో అప్రమత్తమైన ప్రభుత్వం తమ ఆమోదం లేకుండా ఎన్‌వోసీలు జారీ చేయరాదని అన్ని వర్సిటీలకు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఈ వర్సిటీ ఇచ్చే ఎన్‌వోసీలు, అనుమతులు, అనుబంధ గుర్తింపు తదితర అంశాలపై సీఎం కార్యాలయం స్వయంగా పర్యవేక్షిస్తుండటం గమనార్హం. పలు వివరాలను పంపాలని వర్సిటీ అధికారులను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నట్లు సమాచారం.



# డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు

### తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలో 783 గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ కోసం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. డిసెంబర్ 9వ తేదీ నుంచి హాల్ టిక్కెట్‌లో కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. డిసెంబర్ 15,16 తేదీల్లో పరీక్షల్ని నిర్వహిస్తారు.తెలంగాణ గ్రూప్-2 రాత పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ 9వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ మేరకు పరీక్షల టైం టేబుల్ టీజీపీఎస్సీ విడుదల చేసింది.తెలంగాణలో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి డిసెంబరు 15, 16 తేదీల్లో రాత పరీక్షలు జరుగుతాయని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. గ్రూప్ 2 హాల్ టికెట్లు డిసెంబరు 9 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయనికమిషన్ పేర్కొంది. తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల టైంటేబుల్, సూచనలతో కూడిన వివరాలను వెబ్‌సైట్‌లో విడుదల చేశారు. ప్రతి పేపరులో 150 ప్రశ్నలుంటాయి. 150 మార్కులకు పరీక్ష జరుగుతుంది.

Printed, Published and Owned by CHERUKU UPENDER, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad - 500 013 Telangana.
Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin:501505,
Rangareddy District/Hyderabad City, Telangana. E-mail:upendrabbk@gmail.com RNI: TELTEL12215